teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 175 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 23 డిసెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## ఆస్తి పన్ను వడ్డీపై 90 శాతం రాయితీ

భాగ్యనగరవాసులకు జీహెచ్ఎంసీ బంపర్ ఆఫర్

బకాయిలు ఉన్నవారికి భారీ ఊరటనిచ్చిన కమిషనర్




08




విద్యుత్ ఉద్యోగులకు

## భారీ ఊరట

- 17.651 శాతం డీఏ పెంపునకు డిప్యూటీ సీఎం భట్టి ఆమోదం
- 71,387 మంది ఉద్యోగులకు ప్రయోజనం
- విద్యుత్ సంస్థలపై ప్రతి నెలా 9.39 కోట్ల అదనపు భారం

.. వివరాలు 2లో



డీలిమిటేషన్ ప్రక్రియలో జోక్యం

## చేసుకోలేం

- తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు
- 80కి పైగా పిటిషన్లను తోసిపుచ్చిన ధర్మాసనం
- వాదనలను నిరాకరిస్తూ విచారణ ముగించిన కోర్టు

.. వివరాలు 2లో




భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖలను ఒకే ప్లాట్ ఫామ్ మీదకు తీసుకొస్తున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ శాఖలను భూ భారతి పోర్టల్ తో అనుసంధానం చేస్తున్నామన్నారు. వచ్చే నెలలో ఆధునీకరించిన ఈ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తమన్నారు.

# ఒక్క క్లిక్‌తో భూమి జాతకం

రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలన్నీ ఒకే ప్లాట్‌ఫామ్‌పైకి

వచ్చే నెల నుంచే అందుబాటులోకి 'భూ భారతి' పోర్టల్

రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు




హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాంపల్లిలోని సీసీఎల్ఏ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వివిధ విభాగాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ పరిపాలనకు కేంద్రమైన సీసీఎల్ఏ కార్యాలయం నిర్వహణ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్‌కు ధీటుగా ఆఫీసును ఆధునీకరించాలని

మిగతా 2 లో



రూ. 365.75 కోట్ల స్కాలర్‌షిప్

# బకాయిలు విడుదల




ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖలకు నిధుల కేటాయింపు

విద్యార్థుల సంక్షేమమే మా ప్రాధాన్యత: డిప్యూటీ సీఎం

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖలకు సంబంధించిన స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసింది. మొత్తం రూ.365.75 కోట్ల పెండింగ్ బకాయిలను సోమవారం ఆర్థికశాఖ విడుదల చేసింది. ఈ బకాయిల్లో ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.191.63 కోట్లు విడుదల కాగా, గిరిజన సంక్షేమ శాఖకు

మిగతా 2 లో




# తెలంగాణ జర్నలిస్టులకు అలర్ట్

- జర్నలిస్టులకు రెండు రకాల కార్డులు
- తొలిసారి డిజిటల్ మీడియాకు ఛాన్స్
- కార్డు దుర్వినియోగం చేస్తే రద్దు తప్పదు

కొత్త అక్రిడిటేషన్ నిబంధనలు విడుదల


ఫోన్ ట్యాపింగ్ కేసులో

# సిట్ స్పీడ్



- ముగ్గురు మాజీ ఐఏఎస్, ఐపీఎస్ లపై ప్రశ్నల వర్షం
- ప్రభాకర్ రావు నియామకంపై ఆరా
- ఎస్ఐబీ ఓఎస్డీగా ఎంపిక వెనుక ఉన్నదెవరు..?
- మాజీ సీఎస్‌లు సోమేశ్ కుమార్, శాంతి కుమారి విచారణ

02



06

హైదరాబాద్‌లో అంతర్జాతీయ

# కైట్ ఫెస్టివల్



జనవరి 13 నుంచి పరేడ్ గ్రౌండ్‌లో పతంగుల సందడి

వేడుకల నిర్వహణపై అధికారులతో సీఎస్ సమీక్ష

పదవులను గడ్డిపోచలా

# వదిలేసిన చరిత్ర నాది

పార్టీ నాకు కన్నతల్లితో సమానం

కుటుంబ చిచ్చు వ్యాఖ్యలపై హరీష్ రావు తీవ్ర ఆగ్రహం



07

తెలంగాణలో ఇద్దరు

# ఐఏఎస్‌లకు పదోన్నతి



- స్పెషల్ చీఫ్ సెక్రటరీలుగా పదోన్నతి, లెవల్-17 హోదా
- నూతన ఉత్తర్వులను జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

# గ్రామ ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక కరదీపిక

- కరదీపికను ఆవిష్కరించిన సీఎం
- 292 పేజీలతో రూపొందించిన గ్రామీణాభివృద్ధి సంస్థ



07



07

# ప్రకృతి వైపరీత్యమా.. మానవ తప్పిదమా..?

చెక్ డ్యామ్‌ల కూల్చివేతపై సర్కార్ సీరియస్

కావాలనే ధ్వంసం చేస్తే క్రిమినల్ కేసులు తప్పవని స్పష్టం


పెద్దపల్లి జిల్లా ఘటనలపై లోతైన దర్యాప్తుకు నిశ్చయం



నిరసన తెలుపుతూ.. నేలపై కూర్చుని బాధ్యలు స్వీకరిస్తున్న పాలకవర్గం

# ప్రమాణ స్వీకారంలో.. సర్పంచ్ పాలకవర్గం నిరసన

తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన గ్రామ స్వరాజ్యంలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గ్రామ పంచాయతీలో నూతన సర్పంచ్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం అధికారుల మొండి వైఖరికి అద్దం పట్టింది. ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కి ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ.. సర్పంచ్, వార్డు సభ్యులందరూ పంచాయతీ కార్యాలయంలో నేలపై కూర్చుని బాధ్యతలు స్వీకరించిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.



సర్పంచ్ జవ్వాజి రమేష్

## నేలపై కూర్చునే బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్

### సర్పంచ్‌కు అధికారిక కుర్చీ లేదు.. జనంకు నీళ్లు, కుర్చోనికి లేవు

### కనీస వసతులు కల్పించడంలో విఫలమైన కార్యదర్శి

### ప్రోటోకాల్ గాలికి.. స్కూల్ బెంచీలే దిక్కు

### నేలపై కూర్చుని సర్పంచ్ సహా.. వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ

### బాధ్యతలు విస్మరించి మధ్యలోనే వెళ్ళిపోయిన కార్యదర్శి

### ప్రభుత్వం నిధులు ఇవ్వలేదా.. లేక అధికారుల నిర్లక్ష్యమా?

### సర్పంచ్ సహా.. పాలకవర్గం ఆవేదన

### కార్యదర్శి తీరుపై మహిళలు.. వృద్దులు ఆగ్రహం వ్యక్తం

### మంత్రి సీతక్క విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారు: యువత

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమైన సర్పంచ్

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాల్సిన చోట.. అధికారులు అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి అగౌరవంగా వ్యవహరించారు. కొత్తపల్లి గోరి మండలం కొత్తపల్లి పంచాయతీలో సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ ఘటన స్థానిక ప్రజల్లో చర్చనీయంశంగా మారింది. ప్రజలు చర్చించుకుంటున్న తీరు ఇది.



కార్యక్రమంలో ఎక్కువ మంది నిలపడడం కనిపిస్తుంది.. ఐతే ఒక్క మహిళకు కూడా కూర్చోడానికి కుర్చీనే లేదు...

## ప్రోటోకాల్ గాలికి.. స్కూల్ బెంచీలే దిక్కు..!



గ్రామ కార్యదర్శిని ప్రశ్నిస్తున్న సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లు

గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి సంబంధించి అధికారులు తుతూ మంత్రంగా వ్యవహరిస్తూ.. బాధ్యతల మేరకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. కనీసం హాజరైన స్థానిక ప్రజలకు తాగునీరు, ప్రజలు కూర్చోవడానికి కనీస.. సరిపోను కుర్చీలు కూడా ఏర్పాటు చేయలేదు. హాజరైన మొత్తం మహిళలలో.. సగం మంది నిలబడి, మరికొందరు నేలపై కుర్చీని కార్యక్రమాన్ని వీక్షించడం కార్యదర్శి అధికారిక బాధ్యతలకు నిదర్శనం.

### మరీ దారుణంగా:

కార్యాలయంలో సర్పంచ్ కూర్చోవడానికి అధికారిక కుర్చీ లేదు.
వార్డు సభ్యుల కోసం కార్యాలయంలో స్కూల్ బెంచీలు వేసి అగౌరవపరిచారు.
మహిళలకు, వృద్ధులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారు.

### సర్పంచ్ నిరసన: నేలపై కూర్చుని బాధ్యతల స్వీకరణ

అధికారుల తీరును చూసి చలించిపోయిన నూతన సర్పంచ్ జవ్వాజి రమేష్, కార్యదర్శిని నిలదీశారు. "మా గ్రామం ఇంత దీన స్థితిలో ఉందా? ప్రభుత్వం అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదా?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరూ కార్యాలయంలో నేలపైనే కూర్చున్నారు. అదే స్థితిలో తమ బాధ్యతలను స్వీకరించి తమ నిరసనను గళమెత్తారు.

### సీఎం ఫోటో పెట్టలేనంత బిజీనా..?

ప్రశ్నించిన యువత..!

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ఉంచాల్సి ఉండగా, ఆ కనీస బాధ్యతను కూడా కార్యదర్శి విస్మరించారు. దీనిపై గ్రామ యువత స్పందిస్తూ.. "కార్యదర్శి ఎవరో ఒత్తిడికి లొంగి ఈ కార్యక్రమాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రభుత్వం పట్ల, మంత్రి సీతక్క పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని అధికారులు దెబ్బతీస్తున్నారు" అని మండిపడ్డారు.

### జిల్లా కలెక్టర్‌కు విన్నపం

అధికార గర్వంతో వ్యవహరిస్తూ, బాధ్యతలు విస్మరించి కార్యక్రమం ముగియకముందే వెళ్ళిపోయిన పంచాయతీ కార్యదర్శి, మరియు దీనికి బాధ్యుడైన ఎంపీడీవోపై విచారణ జరపాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ స్పీడ్

హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ట్యాపింగ్ రివ్యూ కమిటీలో ఉన్న వారిని సిట్ మరోసారి విచారించింది. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ గా ఉన్న సమయంలో రివ్యూ కమిటీలో ఉన్న జీఏడీ సెక్రటరీ, సీఎస్‌లు, ఇంటెలిజెన్స్ చీఫ్‌ను సిట్ మరోసారి విచారించింది. అలాగే వారి ఇచ్చిన స్టేట్‌మెంట్లను సిట్ రికార్డు చేసింది. ముగ్గురు మాజీ ఐఏఎస్‌లతో పాటు మాజీ ఐపీఎస్ లను సిట్ సాక్షులుగా విచారించింది. మాజీ సీఎస్‌లు సోమేష్ కుమార్, శాంతి కుమారిలను విచారించింది. అలాగే సాధారణ పరిపాలన శాఖ మాజీ పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావుతోపాటు మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్ చంద్‌లపై సిట్ బృందం ప్రశ్నల వర్షం కురిపించింది. ఉన్నతాధికారులు చెప్పినట్లుగానే తాను వ్యవహరించానని ప్రభాకర్ రావు దర్యాప్తు అధికారులకు చెప్పారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలతో పాటు మీడియా ప్రతినిధుల ఫోన్లను సైతం ప్రభాకర్ రావు ట్యాప్ చేసినట్లు తమ దర్యాప్తులో సిట్ గుర్తించింది. ఈ నేపథ్యంలో అసలు ఎస్ఐబీ ఓఎస్‌డీగా ప్రభాకర్ రావు నియామకం వెనుక ఎవరున్నారు? ఆయనను నియమించడంపై ఈ మాజీ అధికారులను సిట్ తాజాగా ప్రశ్నించింది. కేసు దర్యాప్తును స్పీడప్ చేసిన సిట్ మరోవైపు అనుబంధ ఛార్జ్‌షీట్ ఫైల్ చేసేందుకు ప్రయత్నాలు చేపట్టింది.

# ఒక్క క్లిక్‌తో భూమి జాతకం

మొదటి పేజీ తరువాయి





అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో మరోసారి కార్యాలయాన్ని తనిఖీ చేస్తానని, అప్పటి వరకు మార్పు కనిపించాలన్నారు. వరుసగా విభాగాల వారీగా సమీక్షిస్తానన్నారు. అందుకు సంబంధించి అధికారుల పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. దశాబ్దాల క్రితం ప్రభుత్వం వివిధ అవసరాల కోసం ప్రైవేటు వ్యక్తుల నుంచి భూ సేకరణ జరిపిందని, ఇప్పటికీ కొన్ని భూములు ప్రైవేటు వ్యక్తుల పేరు మీదే ఉన్నాయని, ఇవన్నీ కూడా రికార్డులలో మార్చాలన్నారు. అలాగే అసైన్డ్, భూధాన్ భూములపై సమీక్షతో పాటు కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యోగులపై విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఏ విభాగంలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి, కోర్టు కేసులన్నింటిపై పూర్తి స్థాయి సమీక్ష నిర్వహిస్తానని అన్నారు.

### పూర్తి సమాచారం ఉండాలి

రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా నిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయాలు ఒకే మోడల్‌గా ఉండాలని, ఇందుకు సంబంధించిన డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఒక్క క్లిక్‌తో రైతుకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా ఉండాలన్నారు. అదే విధంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్, నాలా ఆర్డర్లు, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, ఫీడ్ బ్యాక్ వంటి పూర్తి సమాచారం లభించేలా సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలతో అనుసంధానం చేస్తూ భూ భారతి పోర్టల్‌ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేస్తామన్నారు. ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావాల్సిన సమాచారం లభిస్తుందన్నారు. క్రయ విక్రయదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ ను రూపొందించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామన్నారు. రెవెన్యూ వ్యవస్థ ఆధునీకరణ చేసే ప్రతి పనిలో సామాన్యుని కోణం ఉండాలని, ఎలాంటి లోపాలకు, తారుమారుకు ఆస్కారం లేకుండా సాఫ్ట్ వేర్‌ను అభివృద్ధి పరచాలని సూచించారు.

# రూ. 365.75 కోట్ల స్కాలర్‌షిప్ "బకాయిలు విడుదల"

మొదటి పేజీ తరువాయి

రూ.152.59 కోట్లు విడుదల అయ్యాయి. ఇక బీసీ సంక్షేమ శాఖకు రూ.21.62 కోట్లు విడుదల చేసినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూగత ప్రభుత్వ హయం నుంచి పెండింగ్ లో ఉన్న బకాయిలన్నీ పూర్తిగా విడుదల చేశామని తెలిపారు. విద్యార్థులు సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటి ఎఫెక్ట్ విద్యార్థులు మీద పడనీయమని పేర్కొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు భారీ ఊరట



హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డిఏ ఖరారు చేస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆమోదం తెలిపారు. బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న ధరల సూచి ఆధారంగా ప్రతి సంవత్సరం జనవరి, జులై నెలలో డియర్ నెస్ అలవెన్స్ /డియర్ నెస్ రిలీఫ్ ను సమీక్షిస్తూ విడుదల చేస్తారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 1-7-2025 నుంచి అమలయ్యేలా ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు డిఏ/డిఆర్ ను 17.651 శాతంగా ఖరారు చేశారు. తాజా ఉత్తర్వులతో విద్యుత్ సంస్థల పరిధిలోనికి 71,387 వేల మంది ఉద్యోగులు, ఆర్టిజెన్లు, పెన్షనర్లు లబ్ది పొందనున్నారు. పెంచిన డీఏ ప్రకారం టీజీ ట్రాన్స్ కోలో 3,036 మంది ఉద్యోగులకు, 3,769 మంది ఆర్టిజన్లకు, 2,446 మంది పెన్షనర్లకు మొత్తంగా 9,251 మందికి లబ్ది చేకూరనుంది. జెన్ కో విషయానికి వస్తే 6,913 మంది ఉద్యోగులకు 3,583 మంది ఆర్టిజన్లకు, 3,579 మంది పెన్షనర్లకు లబ్ధి జరగనుంది. ఎస్పీడీసీఎల్ లో 11,957 మంది ఉద్యోగులకు 8,244 మంది ఆర్టిజన్లకు, 8,244 మంది పెన్షనర్లకు లబ్ధి కలగనుంది. ఎన్పీడీసీఎల్ పరిధిలో 9,728 మంది ఉద్యోగులకు 3,465 మంది ఆర్టిజన్లకు, 6,115 మంది పెన్షనర్లకు లబ్ధి జరగనుంది. మొత్తంగా ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లు కలిపి 71,387 మందికి లబ్ధి చేకూరనుంది.

# డీలిమిటేషన్ ప్రక్రియలో జోక్యం చేసుకోలేం

హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) డీలిమిటేషన్‌పై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ (వార్డుల పునర్విభజన) విభజనలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు వెల్లడించింది. ఇటీవల వార్డుల విభజన అభ్యంతరాలపై హైకోర్టులో 80కి పైగా పిటిషన్లు దాఖలయ్యాయి. అభ్యంతరాల గడువు పూర్తైనందున పిటిషన్ల విచారణను హైకోర్టు ముగించింది. కాగా, జీహెచ్ఎంసీ పరిధిలో చేపట్టిన వార్డుల పునర్విభజన అసంబద్ధంగా, ఏకపక్షంగా జరిగిందని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్లు వేశారు. నగర శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్‌ల విలీనంతో దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్ల వరకు పెరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను పరిపాలన సౌలభ్యం కోసం 300 వార్డులుగా విభజించిన విషయం తెలిసిందే.

# తెలంగాణలో ఇద్దరు ఐఏఎస్ లకు పదోన్నతి

హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేడర్‌కు చెందిన 1996 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు నవీన్ మిట్టల్, ఎం. దాన కిశోర్‌లకు అపెక్స్ స్కేల్ (లెవల్-17)కు పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదోన్నతులు 2026 జనవరి 1 నుంచి లేదా వారు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. పదోన్నతులు, అధికారుల పోస్టింగ్‌లను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుతం ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న నవీన్ మిట్టల్‌ను అదే శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా (స్పెషల్ చీఫ్ సెక్రటరీ) నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, ఎల్ఈటీ, ఎఫ్ (లెట్, ఎఫ్) శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఎం. దాన కిశోర్‌ను కూడా అదే శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగించనున్నారు. ఈ మేరకు సోమవారం జనరల్ అడ్మినిస్ట్రేషన్ (స్పెషల్-ఏ) శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గవర్నర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు ఈ ఉత్తర్వులను విడుదల చేశారు.

# ఏసీపీతో సహా సీఐ, ఎస్ఐలు సస్పెండ్



వరంగల్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): గతంలో వరంగల్ ఏసీపీగా విధులు నిర్వహించిన నందిరాం నాయక్ తో పాటు ప్రస్తుతం సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్ఐ విఠల్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే సమయంలో మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు నమోదు చేసినట్లుగా ఫిర్యాదురావడంతో దీనిపై విచారణ జరిపి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ముగ్గురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తూ డీజిపి ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆధ్యాత్మికత మనిషిని సన్మార్గంలో నడిపిస్తుంది



హనుమకొండ, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఆరెపల్లిలోని హరిహర అయ్యప్ప క్షేత్రంలో నిర్వహించిన మహాపడి పూజ కార్యక్రమానికి సతీసమేతంగా హాజరయ్యారు. అయ్యప్ప స్వాములతో కలిసి మణికంఠ స్వామిని కొలిచారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో ఆలయాల అభివృద్ధి కృషి చేశారని తెలిపారు. అన్ని మతాల విశ్వాసాలను కాపాడుతూ సర్వమతాలకు ప్రాధాన్యతనిస్తూ పండుగలను ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. మాలధారణ మనిషిలో దృఢ చిత్తాన్ని పెంపొందించి, వ్యక్తిత్వ వికాసానికి, దేవుడి పట్ల విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి, కార్పొరేటర్లు సంకు నర్సింగ రావు, చెన్నం మధు, సోదా కిరణ్, నాయకులు నార్లగిరి రమేష్, మిట్టపెల్లి రమేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, పున్నం చందర్, కుచన సునీల్, శరత్ చంద్ర, చాగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌కి సన్మానం



పరకాల, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): పరకాల మండలం మలక్ పేట గ్రామ పంచాయతీ నూతన సర్పంచిగా స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య దీవెనలతో గెలుపొందిన దొమ్మాటి కవిత మధు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఘనంగా సన్మానించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మీ మడికొండ బ్రదర్స్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ బొజ్జం రమేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్, నాయకులు ఉప్పు రఘు నారాయణ, సంగెమ్ బ్రహ్మ చారి, రామరాజు, వరికాడి యుగేందర్, మోతే రవి, మడికొండ మహేష్ తదితరులు.

# ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ విద్యార్థుల ఆందోళన

## ఫాకల్టీని వెంటనే నియమించాలని డిమాండ్



హనుమకొండ, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): హనుమకొండ నగరంలోని పెద్దమ్మ గడ్డ వద్ద ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు బుధవారం రోడ్డుపై బైఠాయించి తీవ్ర నిరసన చేపట్టారు. కాలేజీలో లెక్చరర్లు లేకపోవడం, తరగతులు సక్రమంగా జరగకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. విద్యా సంవత్సరం ప్రారంభమై సంవత్సరం గడుస్తున్నా ఒక్క క్లాస్ కూడా జరగలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలు సమీపిస్తున్నా అధ్యాపకులు నియమించకపోవడం వల్ల తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళనకారులు తెలిపారు. ఫాకల్టీని వెంటనే నియమించే వరకు వెనక్కి తగ్గేది లేదు అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని వారు ఆరోపించారు. విద్యార్థులు రోడ్డుపై కూర్చుని నిరసన చేపట్టడంతో పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై స్పందించిన అధికారులు సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే, స్పష్టమైన చర్యలు తీసుకునే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని విద్యార్థులు స్పష్టం చేశారు.

# ప్రవళిక పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలి

## పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి



మూసాపేట, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల గ్రామంలో తేదీ. 17-12-2025 రోజున స్థానిక ఎన్నికలలో గెలిచిన సర్పంచ్ అభ్యర్థి,వార్డు మెంబర్లు డీజేలతో గ్రామ మధ్యలో సంబరాలు చేసుకుంటుండగా అదే గ్రామానికి చెందిన ఎస్సి మాల కులానికి చెందిన శ్రీనివాసులు (తండ్రి ఆశన్న) కు ఒక కొడుకు అశోక్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఒక కూతురు ప్రవళిక పెద్దమ్మాయి వయసు 20 సంవత్సరాలు ఇంటర్మీడియట్ బైపిసి చేసి ఈ మధ్యలో చదువు ఆపేసి ఇంటి దగ్గర ఉంటుంది. స్థానిక ఎన్నికలు అయిపోయి సంబరాలు చేసుకుంటున్న సర్పంచులను వార్డ్ మెంబర్లను చూడడానికి అక్కడికి వెళ్లిన ప్రవళికను అదే గ్రామానికి చెందిన సంగు విష్ణు (తండ్రి తిరుపతయ్య) ముదిరాజు కులానికి చెందిన వ్యక్తి అక్కడికి చూడడానికి వెళ్లిన ప్రవళికను బలవంతంగా రైతు వేదికలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఆయనతో పాటు ఆయన స్నేహితులు కూడ అత్యాచారానికి పాల్పడడంతో ఆమెకు తీవ్ర రక్తస్రావం జరిగి స్పృహ తప్పి పడిపోయింది. దానితో కంగారు పడిన నిందితుడు విష్ణు అదే గ్రామానికి చెందిన అజయ్, శివకుమార్, అరుణ్ లకు ఫోన్ చేసి ప్రవళిక డీజే సౌండ్ కు హార్ట్ టాక్ వచ్చి స్పృహ తప్పిపోయింది అని నమ్మబలికి అదే గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్లి చూపియడంతో ఆమె పల్స్ రేటు పడిపోయింది, ఆమెను గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకు వెళ్ళమని చెప్పడంతో అప్పుడు వారు వెంటనే ప్రవళిక అమ్మ వాళ్ళకు తెలియజేశారు. ప్రవళిక తల్లిదండ్రులు వచ్చేసరికి లేట్ అవుతుందని ఆటోలో తీసుక వెళుతుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ రావడంతో అంబులెన్స్ లో ఎక్కించుకొని జానంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి డాక్టర్లకు చూయించగా అప్పటికే యువతి చనిపోయిందని డాక్టర్లు తెలియజేశారు. ఆమెను నిందితుని ఇంటి దగ్గరనే పూడ్చాలని చెప్పినందుకు భీమన్నను పోలీసులు విపరీతంగా కొట్టి జీపులో ఎక్కించడం జరిగింది. విష్ణు అంబులెన్స్ లో ఎక్కించే వరకు దగ్గర ఉండి అంబులెన్స్ ఎక్కించిన తర్వాత అతడు అక్కడి నుంచి పారిపోవడం జరిగింది. కానీ ప్రవళిక తల్లిదండ్రులు విష్ణు ఒక్కని వల్లనే అయింది కాదు ఇది అతని తోపాటు ఇంకా అరుణ్, శివ, అజయ్ ఉన్నారని వారిని కూడా అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.అంతటి అఘాయిత్యం ఒక్కరు చేయలేదని, అమ్మాయి చాలా బలవంతురాలని, ముగ్గురు నలుగురు కలిసి అమ్మాయిని రేప్ చేసి తమ కూతురును చంపేశారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తేదీ. 18 -12 - 2025 రోజున ప్రవళిక తండ్రి శ్రీనివాసులు మూసాపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం వలన పోలీసులు విష్ణు ఒక్కడినే అరెస్టు చేశారని చెప్పడం జరిగింది. ఇంకా మిగతా నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని వారు పోలీసులను ప్రశ్నిస్తున్నారు. ప్రజాసంఘాలుగా మేము కూడ నిందితులందరిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. బాధితులకు ఎస్సీ ఎస్టీ చట్ట ప్రకారంగా రావాల్సిన నష్టపరిహారం వెంటనే అందజేయాలి.

ఒక ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి
మూడు ఎకరాల భూమి ఇవ్వాలి
బాధిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి.

నిజ నిర్ధారణ కమిటీ శ్రీదేవి చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో కన్వీనర్ ఈరపాగ గోవిందు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి వామన్ కుమార్, ఆదివాసి హక్కుల పోరాట కమిటీ కన్వీనర్ మన్యంకొండ ,తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కస్తూరి, శాంతమ్మ, దీపమ్మ నాగమ్మ, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వరద సహాయక చర్యల నమూనా ప్రదర్శన

## ఎస్.డి.ఆర్.ఎఫ్(స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) టీం





మామునూర్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ (ఎన్.డి.ఎమ్.ఎ), తెలంగాణ ప్రభుత్వం కలసి వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై రాష్ట్రస్థాయిలో మాక్ ఎక్సర్సైజ్ ను నిర్వహించాలని ఆదేశించగా మామునూర్ 4వ బెటాలియన్ కు చెందిన ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందం రెండు టీములుగా ఏర్పడి అసిస్టెంట్ కమాండెంట్ పి.కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఒకటి వరంగల్ లో చిన్న వడ్డపల్లి చెరువులో, మరొకటి ఎస్.డి.ఆర్.ఎఫ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎం.రవి ఆధ్వర్యంలో హనుమకొండ రెడ్డిపురం చెరువులో, ఎస్.డి.ఆర్.ఎఫ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ వేణు ఆధ్వర్యంలో లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి సమ్మయ్య నగర్ లో ఈ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఈ ఎక్సర్సైజ్ ముఖ్య ఉద్దేశం వరదలు సంభవించే ముందు తీసుకునే ముందస్తు చర్యలు, వరదలు సంభవించినప్పుడు చేయవలసిన సహాయక చర్యలు, వరదలు తగ్గిన తర్వాత తీసుకోవాల్సిన సహాయక చర్యల గురించి ఈ ఎక్సర్సైజ్ లో తెలియజేశారు. వరదలలో చిక్కుకున్న ప్రజలను రక్షించి సురక్ష ప్రాంతాల తరలించడం, వరదల కారణంగా భవనాలు కూలి అందులో చిక్కుకున్న ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకు రావడం గురించి ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఎస్డిఆర్ఎఫ్ బృందం ఎంతో చాకచక్యంగా ధైర్య సాహసంతో ఈ మాక్ ఎక్సర్సైజ్ ను విజయవంతంగా పూర్తి చేసినందుకు వరంగల్, హనుమకొండ కలెక్టర్లు, స్థానిక ఎమ్మెల్యేలు అలాగే నాలుగవ బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు అభినందించారు.

# 4వ బెటాలియన్ ఆవరణలో గడ్డం వెంకటస్వామి వర్ధంతి





మామునూరు, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో గడ్డం వెంకట స్వామి వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి గారు 14వ లోక్ సభ సభ్యుడు, పెద్దపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారని, ఈయన కాకా అని మరియు గుడిసెల వెంకటస్వామి అని ప్రసిద్ధి అని తెలియజేసారు. కాకా భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయ పార్టీ సభ్యుడు. కాకా 3సార్లు ఎంఎల్ఏ, 7సార్లు పార్లమెంట్ సభ్యుడిగా మరియు వివిధ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలలో 3సార్లు కేంద్ర మంత్రిగా పని చేశారు. కాకా గారు 80 వేల మంది నిరాశ్రయులకు కుల వివక్ష లేకుండా %ంఎ, ర% లేదా బిసి అని చూడకుండా ఇళ్ళు పొందడానికి సహాయం చేసారు. గడ్డం వెంకటస్వామి సంతానం ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతురులు. ఇతని కుమారులు గడ్డం వినోద్ కుమార్ మాజీ ఎంఎల్ఏ మరియు మంత్రి, గడ్డం వివేకానంద్ ఇద్దరు రాజకీయ నాయకులు అని తెలియజేసారు. వెంకటస్వామి 2014 డిసెంబర్ 22న హైదరాబాద్ లోని కేర్ హాస్పిటల్ లో అనారోగ్యంతో 85 సంవత్సరాల వయస్సులో మరణించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పి. శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కార్తీక్, సర్వర్, రాజ్ కుమార్ మరియు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్, బెటాలియన్ మినిస్ట్రియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మక్క సారాలమ్మ గద్దెల ప్రాంగణ స్తంభాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

తాడ్వాయి, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): సోమవారం తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారమ్మ దేవాలయ గద్దెల ప్రాంగణ రాతి స్తంభాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ఆలయ గద్దెల రాతి స్తంభాల ఆర్కిటెక్చర్ శివ నాగిరెడ్డి రాతి రాతి స్తంభాల పై భాగంలో పై భాగంలో అమర్చబడే రాతి చిహ్నాల వివరాలను కలెక్టర్ వివరించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రాతి స్తంభాల నిర్మాణంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సంబంధిత గుత్తేదారులను అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్ , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎంట్రీలను పూర్తి చేయాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను జనవరి 13 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలు, ఓటరు మ్యాపింగ్ తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎలక్టర్ మ్యాపింగ్‌ను సమర్థవంతంగా చేపట్టాలని, ఓటరు జాబితాల్లో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను జాగ్రత్తగా గుర్తించి సరిచేయాలని సూచించారు. బ్లర్ ఫోటోలు ఉన్న ఓటరు ఎంట్రీలు, ఒకే వ్యక్తికి సంబంధించిన సమానమైన వివరాలతో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలను తప్పనిసరిగా పరిశీలించి సవరణలు చేపట్టాలని, ఓటరు జాబితా పూర్తిగా ఖచ్చితమైనదిగా, విశ్వసనీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని, నిర్దేశిత గడువులోగా అన్ని దశలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ అంశాలను అత్యంత ముఖ్యమైనవిగా పరిగణించి అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని రెండు.నియోజకవర్గాల పురోగతిని గణాంకాల ఆధారంగా సమీక్షించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, సమానమైన వివరాలు, బ్లర్ ఫోటోలు వంటి లోపాలను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులు, ఎంట్రీలు, సవరణలు, తొలగింపులు మరియు నవీకరణల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని, ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సూపర్ వైజర్లు, బూతు స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఓటరు జాబితా రూపొందించాలని స్పష్టం చేశారు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకోవాలని తద్వారా జిల్లాలో ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. సూపర్ వైజర్లు కు లక్ష్యం నిర్దేశించాలని ఆదేశించారు.

ప్రతి రోజు నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): సోమవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ ఛాంబరులో పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల శర్మ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. పర్యాటకశాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ చేయడానికి ప్రోత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్లో అప్లోడ్ చేయడానికి ఈ పోటీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యం కల్పించే విధంగా 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా మూడు ఫోటోలు, 60 సెకండ్ల వీడియో 100 పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా గూగుల్ ఫామ్‌లో https://FORMS. GLE/VVJB7NZWBUZ7WW.JY6 సమర్పించాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తదితర వివరాలను తెలియజేయాలని సూచించారు. 50, 30, 20 వేల రూపాయలు బహుమతి ఇస్తామన్నారు. 10 మందికి కన్సోలేషన్ బహుమతులు అంద చేస్తామని, సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో ఈ బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పర్యాటక అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికపరమైన ఆస్తుల కోసం 3 నెలల ప్రత్యేక కార్యక్రమం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): మీ డబ్బు, మీ హక్కు

2025 డిసెంబర్ 24న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి 2025 అక్టోబర్ 4 న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఇది 2025 అక్టోబర్ 01 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని తెలిపారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా చూసుకోవాలన్న ప్రభుత్వ నిబద్ధతను అనుగుణంగా ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దశలవారీగా జిల్లా స్థాయి శిబిరాలను నిర్వహిస్తున్నారని, 2025 డిసెంబర్ 24 న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి శిభిరం జరుగుతుందని, క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిభిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా పొందొచ్చుని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని ఎల్డిఎం తిరుపతిని ఆదేశించారు.

## విపత్తుల నిర్వహణపై మోరంచపల్లి వాగులో మాక్ డ్రిల్







### విపత్తులో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఏ) ఆదేశాల మేరకు సోమవారం మోరంచపల్లి వాగు పరిధిలో వరదల వంటి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా పర్యవేక్షించారు. భారీ వర్షాల కారణంగా వరదలు రావడం, వాగులు ఉప్పొంగడం, ప్రజలు మరియు పశువులు నీటిలో చిక్కుకుపోవడం వంటి విపత్తు పరిస్థితుల్లో ప్రజలను, పశువులను కాపాడేందుకు ముందస్తు అవగహన కార్యక్రమం మాక్ డ్రిల్ ఎంతనానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం తక్షణమే ఎలా స్పందించాలి, వివిధ శాఖలు సమన్వయంతో సహాయక చర్యలను ఎలా అమలు చేయాలి అనే అంశాలపై ప్రత్యక్షంగా ప్రదర్శించారు. మోరంచపల్లి వాగులో వరద ప్రవాహంలో చిక్కుకున్న వ్యక్తులను, పశువులను సురక్షితంగా రక్షించే విధానాలు, నీటిలో కొట్టుకుపోయిన వారిని గుర్తించి బయటకు తీసుకురావడం, అవసరమైతే పరిసర కాలనీలను ఖాళీ చేయించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలను మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. అలాగే అత్యవసర సేవలు తదితర అంశాలను వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, పోలీస్, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖ పాల్గొని సహాయక చర్యలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమార స్వామి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, ఈడీఎం శ్రీకాంత్ వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉడుగుల కట్టయ్య గౌడ్‌కు నివాళులు



చెన్నారావు, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఊడుగుల కట్టయ్యకు ఉప్పరపల్లి విద్యా, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కట్టయ్య దశ దిన కర్మ కార్యక్రమం ను సోమవారం వారి స్వగృహం లో నిర్వహించగా ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కట్టయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కట్టయ్య కుమారులు ఉడుగుల ఐలయ్య, రమేష్, శ్రీను,రాజు లను పరామర్శించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కట్టయ్య తన కుటుంబం కోసం ఎంతో శ్రమించి పిల్లలను పెద్ద చేశారని, కుమారుల సేవలు సమాజానికి అవసరమని, మీరు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ

కార్యక్రమంలో బోయిని శ్రీనివాస్, సంగెం శంకర్, రాజు, బుడుగుల రమేష్, సాంబయ్య, కట్టయ్య, రాజు,తదితరులతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బి.ఎల్.ఓ. ల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతి సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని మండలాల తహసీల్దారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## గురుకులాల విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### రీజనల్ కోఆర్డినేటర్ పి. రత్నకుమారి



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): మహబూబాద్ రీజియన్ సాంఘిక గిరిజన, బీసీ, సాధారణ, వెనుకబడిన సంక్షేమ రెసిడెన్షియల్ గురుకులాల విద్యాసంస్థల్లో 2026–27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశాలకు అదేవిధంగా, 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల ప్రవేశానికి గురుకులాల్లో భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని రీజనల్ కోఆర్డినేటర్ పి. రత్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు WWW.tgcet.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా రూపాయలు 100/– చెల్లించి తేదీ 21–01–2026 లోగా దరఖాస్తులు సమీపంలో ఉన్న మీ సేవలో లేక ఆన్లైన్ సెంటర్లో అప్లై చేయవలసిందిగా కోరారు.

## సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన రాజేందర్ ముదిరాజ్



ములుగు, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా బరిగలోని పల్లి గ్రామ సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన మేప ములుగు జిల్లా అధ్యక్షులు రాజేందర్ ముదిరాజ్ ని మరియు గోరుకొత్తపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ నిమ్మల శంకర్ ముదిరాజును శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపిన ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజులు ఇంకా రాజకీయాల్లో రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో ఎదగాలని కోరుకుంటున్నామని వారు తెలిపారు. రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాల్లో ముదిరాజులు గెలవాలని వారు కోరారు.

# అబ్దుల్ ఖాదర్ దర్గాలో చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే





మహబూబ్‌నగర్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): మహబూబ్‌నగర్ నగరంలోని ప్రసిద్ధ అబ్దుల్ ఖాదర్ దర్గా 87వ గందోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ నగరం కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రజలు సోదరభావంతో కలిసి నివసిస్తూ, అన్ని మతాల పండుగలను పరస్పర గౌరవంతో, సుఖసంతోషాలతో జరుపుకుంటున్న నగరమని తెలిపారు. ఇలాంటి సామరస్య సంప్రదాయం కొనసాగుతూ సమాజంలో శాంతి, ఐక్యత మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. అబ్దుల్ ఖాదర్ దర్గా వంటి పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రాలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, మానవతా విలువలను ప్రజల్లో పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. గందోత్సవం సందర్భంగా నిర్వహించే ప్రార్థనలు, సేవా కార్యక్రమాలు సమాజాన్ని ఐక్యంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు డిసిసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సాదుల్లా, ఫయాజ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషెద్ ఖాన్, అంజద్, ఉమర్ , దర్గా పీఠాధిపతి జమీర్, ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు, వివిధ వర్గాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పెర అనసూర్య చిత్రపటానికి నివాళ్ళు



ఖమ్మం, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): కొప్పెర అనసూర్య చిత్రపటానికి నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవాని, ఈరోజు ముదిరాజ్ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పెర జానకి రాములు తల్లి క్రీస్తు శేషులు కొప్పెర అనసూర్య దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవాని పాల్గొన్న ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు రావుల హనుమంతరావు, గోల్కొండ అంజయ్య మరియు కాంగ్రెస్ నాయకులు మున్నేన జగన్, ముత్యం సూర్య తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం గ్రామ అభివృద్ధికి నూతన అధ్యాయం

## సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన పోలేబోయిన సుజాత

## శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కరకగూడెం, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో కరకగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోలేబోయిన సుజాత ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ చందా లింగయ్య దొర, టీపీసీసీ సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ముఖ్యంగా సర్పంచ్ పోలేబోయిన సుజాతకి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. కరకగూడెం ప్రజల ఆశీస్సులతో నమ్మకంతో గెలిచిన సర్పంచ్ పోలేబోయిన సుజాత గ్రామాల అభివృద్ధి – సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ సంక్షేమ విధానాలను గ్రామ స్థాయిలో అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తూ, గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ సుజాత ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, కునుసోత్ సాగర్, ముంజాల సాయిబాబా,గోగ్గలి రవి,షేక్ రఫీ, చందా నాగేశ్వరరావు, చందా వెంకటరత్నమ్మ, జట్ల సత్యం,బిలపాటి సంపత్, దంచనాల రాజేంద్రప్రసాద్, కార్యకర్తలు మహిళలు యువకులు అభిమానులు వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంచెంచెర్వుపల్లిలో కొలువుదీరిన పాలకవర్గం

## ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ సపవట్ ఇశ్రా



వెంకటాపూర్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): గ్రామ వికాసమే లక్ష్యంగా ఇంచెంచెర్వుపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం నేడు అట్టహాసంగా బాధ్యతలు స్వీకరించింది. గ్రామంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఉత్సాహంగా.. ప్రమాణ స్వీకారంలో

స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతినిధులు, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ప్రమాణం చేశారు.

పాలకవర్గ వివరాలు:

సర్పంచ్: సపవట్ ఇశ్రా
ఉప సర్పంచ్: సపవట్ సరిత
1వ వార్డు: బానోత్ సునీత
2వ వార్డు: ఆగే రాజు
3వ వార్డు: గుగులోత్ చేద్రు
4వ వార్డు: ఎడ్ల మురళి
5వ వార్డు: కామ ప్రవలిక
6వ వార్డు: చిన్నల సరిత
7వ వార్డు: నర్రావుల సంపత్

**యువత మద్దతు - అభినందనల జల్లు**

ఈ సందర్భంగా గ్రామ యువత మరియు స్థానికులు నూతన పాలకవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారానికి, విద్యా, వైద్య, పారిశుద్ధ్య రంగాల్లో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వారు కోరారు. ముఖ్యంగా గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, పాలకవర్గం తీసుకునే ప్రతి మంచి నిర్ణయానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని యువత ప్రకటించింది.

“గ్రామ అభివృద్ధి కోసం నూతన పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరుకుంటున్నాము. యువత తరపున మరియు వ్యక్తిగతంగా గ్రామ సమస్యల పరిష్కారంలో మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.” – యువత ప్రతినిధి ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.



# ప్రమాణంతో బాధ్యత ప్రజలతోనే అభివృద్ధి

## విప్పల సింగారం గ్రామపంచాయతీలో ప్రజాస్వామ్యానికి నూతన ఆరంభం



మణుగూరు, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల స్పష్టమైన తీర్పుతో ఎన్నికైన విప్పల సింగారం గ్రామపంచాయతీ నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులుపాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన నమ్మకమే తమ అసలైన బలం అని గుర్తుంచుకుని, గ్రామ అభివృద్ధిని కేంద్రంగా చేసుకొని పాలన సాగించాలని సూచించారు. పారదర్శకత, సమన్వయం, ప్రజలతో నిరంతర సంభాషణ ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు చేరేలా కృషి చేయాలని కోరారు. గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధి, త్రాగునీటి సమస్యల పరిష్కారం, విద్య%–%ఆరోగ్య రంగాల బలోపేతం, శుభ్రత కార్యక్రమాల అమలులో సమిష్టి బాధ్యత తీసుకోవాలని నూతన ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. విప్పల సింగారం గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే ప్రతి ప్రయత్నానికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రమాణ స్వీకారంతో ప్రజాసేవకు అడుగుపెట్టిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో కొత్త ఆశలు, అభివృద్ధిపై విశ్వాసాన్ని మరింత బలపరిచింది. ఈ కార్యక్రమంలో %వీణా% శ్రీనివాస రావు, సర్పంచ్ పాల్వంచ రాములు, ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి గారు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సిరియాల చైతన్య నాయుడు, మండల ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి



ములుగు జిల్లా, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08, గృహ నిర్మాణ శాఖకు 04, పెన్షన్ 06, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

జనగాం జిల్లా, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు, ఆర్డీ ఓ లు, తహసీల్దార్ లు పాల్గొన్నారు



# మళ్ళీ తెరపైకి 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశం

## హైకోర్టు స్టే నేపథ్యంలో ప్రభుత్వ తదుపరి కార్యాచరణ
## జనవరి 2 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
## స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై కీలక చర్చ



హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జనవరి 2 నుంచి ప్రారంభం కానున్నాయి. కాగా ఈ సమావేశాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, పీఏసీఎస్ ఎన్నికలు, మున్సిపల్–కార్పొరేషన్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నట్టు సమాచారం. గత సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆగస్టు 2025లో పంచాయతీ రాజ్ చట్టాల సవరణలకు శాసనసభ ఆమోదం కూడా తెలిపింది. అయితే రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించడాన్ని రాజ్యాంగ విరుద్ధమంటూ అక్టోబర్‌లో హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్లు లేకుండా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరపకూడదని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం పరిమితిని తొలగించాలని ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభలో తీర్మానాలు, పార్లమెంటులో ప్రైవేట్ బిల్లులు, ఢిల్లీలో ధర్నాలు వంటి చర్యలకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.

# యువ పరిశోధకుల కోసం శక్తి స్కాలర్స్ ఫెలోషిప్

## జాతీయ మహిళా కమిషన్ సరికొత్త శ్రీకారం
## ఎంపికైన అభ్యర్థులకు ఆరు నెలల ఆర్థిక ప్రోత్సాహకం



న్యూ ఢిల్లీ, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): జాతీయ మహిళా కమిషన్, ఎన్సీడబ్ల్యూ, శక్తి స్కాలర్స్ ఎన్సీడబ్ల్యూ యొక్క యంగ్ రీసెర్చ్ ఫెలోషిప్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది భారతదేశంలోని మహిళలను ప్రభావితం చేసే సమస్యలపై విధాన ఆధారిత పరిశోధనలను చేపట్టడానికి యువ విద్యార్థులు మరియు పరిశోధకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. మహిళల భద్రత మరియు గౌరవం, లింగ ఆధారిత హింస, చట్టపరమైన హక్కులు మరియు న్యాయం పొందడం, సైబర్ భద్రత, ఆరోగ్యం మరియు పోషకాహారం, ఆర్థిక సాధికారత మరియు కార్మిక భాగస్వామ్యం వంటి కీలక రంగాలపై బహుళ విభాగ పరిశోధనలను ప్రోత్సహించడం ఈ ఫెలోషిప్ లక్ష్యం. గుర్తింపు పొందిన సంస్థ నుండి గ్రాడ్యుయేషన్ కనీస అర్హత కలిగిన 21 మరియు 30 సంవత్సరాల మధ్య వయస్సు గల పౌరులకు ఈ ఫెలోషిప్ తెరిచి ఉంది. ఎంపికైన అభ్యర్థులకు ఆరు నెలల పరిశోధన అధ్యయనం చేపట్టడానికి లక్ష రూపాయల పరిశోధన గ్రాంట్‌ను అందజేస్తామని ఎన్సీడబ్ల్యూ తెలిపింది. విద్యార్థులు ఈ నెల 31 వరకు తమ దరఖాస్తులను సమర్పించవచ్చు.

# బాధ్యతాయుతంగా పనిచేయాలి

## సర్పంచులు, సభ్యులకు మంత్రి సీతక్క పిలుపు
## రాష్ట్ర అభివృద్ధికి పల్లెలే పునాది అని స్పష్టం



హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, వార్డు సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. గ్రామ ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చే విధంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు, వార్డు సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజల నమ్మకంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన దిశగా పనిచేయాలని, గ్రామాలే రాష్ట్ర అభివృద్ధికి పునాది అన్నారు. సర్పంచులు వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేస్తేనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందనీ, గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపే నాయకత్వం అందించాలని, ప్రజాప్రతినిధులు ధైర్యంగా ముందుకు సాగాలని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.

# వరద ప్రభావిత ప్రాంతంలో మాక్ ఎక్సర్సైజ్

## పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
## చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో వరదలచర్యలపై మాక్ డ్రిల్





వరంగల్ జిల్లా, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఏ) జారీ చేసిన ఆదేశాల మేరక వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ఒకే సారి వర్షాలు,వరదలు లాంటి విపత్తులు సంభవించిన జిల్లా యంత్రాంగం ఎలా స్పందించాలి, సహాయక చర్యలు ఎలా సమన్వయంతో నిర్వహించాలి అనే అంశాలపై మాక్ డ్రిల్

సోమవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను సోమవారం వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో, నవయుగ కాలనీలలో ఏకకాలంలో నిర్వహించారు. నిరంతర భారీ వర్షాల కారణంగా వరదలు, చెరువులు నిండిపోవడం, రహదారులు దెబ్బతినడం, ప్రజలు మరియు పశువులు నీటిలో చిక్కుకుపోవడం, కాలనీలు నీటమునగడం వంటి విపత్తు పరిస్థితులను ఊహించి ఈ అభ్యాసం చేపట్టబడింది. ముఖ్యంగా చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో, నవయుగా కాలనీ తదితర ప్రాంతాలలో వరద పరిస్థితులను సృష్టించి, వాటికి సంబంధించిన సహాయక చర్యలను ప్రత్యక్షంగా అమలు చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డ్రిల్ సాధారణ పరిశీలకులు గద్వాల డీఎఫ్ఓ అశోక్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిసిపి అంకిత్, ఏసీపీ శుభం, వరంగల్ ఆర్డీవో సుమా, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, తో పాటు సహాయక చర్యల మాక్ డ్రిల్ పర్యవేక్షించారు వర్షాల వలన వరదలు సంభవించి చెరువు నిండి నీటి ప్రవాహం లో చిక్కుకున్న పశువులను, నీటిలో మునిగి కొట్టుకు పోతున్న వ్యక్తిని,నీటి లో చిక్కుకు పోయిన వ్యక్తులను రక్షించేందుకు సహాయక చర్యల్లో అగ్నిమాపక శాఖ నుండి 35 మంది, పోలీస్ శాఖ నుండి 35 మంది, ఎస్ డీ ఆర్ ఎఫ్ సిబ్బంది 12 మంది, ఆపదమిత్ర వాలంటీర్లు 30 మంది, ఇతర శాఖల అధికారులు, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం తో రక్షణ సహాయక చర్యలు మాక్ డ్రిల్ చేపట్టారు. కలెక్టర్ మాక్ డ్రిల్‌ను స్వయంగా పర్యవేక్షిస్తూ దగ్గరుండి నిర్వహించారు. వరద నీటితో ముంపునకు గురైన నవయుగ కాలనీలోని ఇళ్ల నుండి ప్రజలను ఎస్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలు రోప్ తాళ్లు, బోట్లు, స్ట్రెచర్ల సహాయంతో మహిళలు చిన్నారులు వృద్ధులను రెస్క్యూ బృందాలు కాపాడాయి. వరదల్లో చిక్కుకున్న వారిని సహాయక బృందాలు అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలను సాగించారు. వరద నీటిలో ముంపునకు గురైన బాధితులు ఇళ్లపైకి చేరగా వారికి ఆహార ప్యాకెట్లతోపాటు నీళ్ల సీసాలను డ్రోన్ల సహాయంతో అందించారు. వరద నీటిలో చిక్కుకున్న ఒక్కొక్క ఇంటికి రెస్క్యూ బృందాలు చేరుకొని వారికి ధైర్యం చెబుతూ సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. వరదల్లో నీట మునిగిన ఇండ్లలో ని ప్రజలకు డ్రోన్ల సహాయంతో మంచినీటి బాటిల్స్, మందులు, నిత్యావసరాలు అందించారు. వరద ముంపు నుండి బయటికి తీసుకు వచ్చిన ప్రజలను పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. లైఫ్ బోట్, లైఫ్ జాకెట్, స్ట్రెచర్, రోప్ తాళ్ల సహాయంతో సహాయక చర్యలను రెస్క్యూ బృందాలు సాగించారు. చిన్న వడ్డేపల్లి చెరువు వరద నీటిలో కొట్టుకుపోతున్న వారిని లైఫ్ బోటుతో రెస్క్యూ బృందం సభ్యులు కాపాడారు. బాధితులకు ప్రథమ చికిత్సను అందించి మెరుగైన వైద్య సహాయం కోసం సమీపంలోని దేశాయిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనంలో తరలించారు. అదేవిధంగా వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్న పశు సంపదను రెస్క్యూ బృందాలు రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. వరదలు వరద ప్రవాహంలో చిక్కుకున్న బాధితులను వాహనాల్లో పునరావాస కేంద్రాలకు, ప్రథమ చికిత్స కేంద్రానికి తరలించారు. బాధితులను పునరావాస కేంద్రానికి భోజనం, తాగునీరు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. పునరావాస కేంద్రంలో కాలనీ ప్రజల కోసం బెడ్స్, బ్లాంకెట్స్, తదితర నిత్యావసరాల సౌకర్యాలను కల్పించారు. మాక్ ఎక్సర్సైజ్ ను పరిశీలించిన నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నవయుగ కాలనీ, చిన్న వడ్డేపల్లి ప్రాంతం వద్ద రెస్క్యూ బృందాలు చేపట్టిన మాక్ ఎక్సర్సైజును వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి క్షేత్రస్థాయిలో అక్కడే ఉండి సహాయక చర్యలను పరిశీలించారు. రెస్క్యూ బృందాలు, వివిధ శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలను పర్యవేక్షించారు. అదేవిధంగా ప్రథమ చికిత్స కేంద్రం, రిఫరల్ ఆసుపత్రి, పునరావాస కేంద్రంలో సురక్షితంగా తరలించిన వరద ముంపు ప్రాంతాల ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, భోజనం వసతులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. హైదరాబాద్ నుండి మాక్ ఎక్సర్సైజ్ గురించి ఉన్నతాధికారులకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ప్రాణ నష్టం జరగొద్దని అన్నారు. విపత్తుల సమయంలో అత్యవసరమైతేనే బయటికి రావాలన్నారు. విపత్తు సమయంలో అధికారులు చేరుకునే లోపే నగర ప్రజలు సాధ్యమైనంత వరకు స్వయంగా సహాయ కార్యక్రమలు చేపట్టుకోవాలన్నారు. విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ పరిశీలకులు పరిశీలకులు గద్వాల డీఎఫ్ఓ అశోక్, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్య ఉద్దేశం విపత్తుల వల్ల ఒక్క ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకే ఈలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీవోలు ఉమారాణి, సుమ, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, విద్యుత్ ఎస్ ఈ గౌతమ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంజిఎం సూపరింటెండెంట్ హరీష్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ కమీషనర్లు సమ్మయ్య, ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, హెచ్ ఓ రెడ్డి, తహసిల్దార్లు శ్రీకాంత్ మహమ్మద్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోండి

## వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్



జనగాం, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): రైతులకు యూరియా ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరువుల బుకింగ్ యాప్‌ను ప్రతి రైతు తప్పనిసరిగా వినియోగించాలని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. సోమవారం జనగాం పట్టణం లోని గ్రోమోర్ ఎరువుల దుకాణంని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా యాప్ ద్వారా ఇప్పటి వరకు జరిగిన అమ్మకాలను సంబంధిత రిజిస్టర్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ డీలర్ యూరియా అమ్మకాల రిజిస్టర్ ని తప్పకుండ నిర్వహించాలని, అందులో ఈసారి కొత్తగా బుకింగ్ ఐడి అని ఒక కాలామ్ ని పెట్టి దాని ద్వారా జరుగుతున్న అమ్మకాల కు సంబందించిన పూర్తి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారూ. ఈ యాప్ ద్వారా ఎరువులు సమయానికి, అవసరానికి తగ్గట్టుగా, ఎలాంటి అవకతవకలు లేకుండా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకోవచ్చని, అనవసరంగా దుకాణాల వద్ద గుమిగూడాల్సిన అవసరం ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, ఒక రైతు ఒకే చోట లేదా పలు చోట్ల పునరావృతంగా యూరియా కొనుగోలు చేయకుండా నియంత్రణ సాధ్యమవుతుందని వివరించారు.

**యూరియా ఎరువుల బుకింగ్ విధానం**

దశ-1: ప్లే స్టోర్ నుండి Fertilizer Booking App ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

దశ-2: ఏదైనా మొబైల్ నంబర్‌తో యాప్‌లో లాగిన్ అవ్వాలి.

దశ-3 : మొబైల్‌కు వచ్చిన OTP నమోదు చేయాలి.

దశ-4 : యూరియా అవసరమైన పట్టాదారు యొక్క PPB (పట్టాదారు పాస్‌బుక్) నంబర్ నమోదు చేయాలి.

దశ-5: ప్రస్తుతం సాగు చేస్తున్న పంటకు సంబంధించిన పంట నమోదు (Crop Booking) వివరాలు నమోదు చేయాలి.

దశ-6: ఆ పంటకు అనుగుణంగా బుక్ చేసుకోవచ్చని అనుమతించిన యూరియా సంచుల కోటా యాప్‌లో కనిపిస్తుంది. రైతు తన అవసరానికి అనుగుణంగా సంచుల సంఖ్యను ఎంపిక చేసుకోవచ్చు.

దశ-7: యూరియా తీసుకోవాలనుకున్న మండలం మరియు డీలర్‌ను ఎంపిక చేసుకోవాలి.

దశ-8: బుకింగ్‌ను నిర్ధారించాలి (Confirm Booking).

దశ-9: బుకింగ్ పూర్తైన తర్వాత ఒక Booking ID జనరేట్ అవుతుంది. అదే వివరాలు రైతు మొబైల్‌కు సందేశంగా వస్తాయి.

దశ-10: రైతు ఆ Booking ID తో ఎంపిక చేసుకున్న డీలర్ వద్దకు వెళ్లి యూరియా తీసుకోవాలి.

దశ-11: డీలర్ తన లాగిన్‌లో రైతు తీసుకొచ్చిన Booking IDను క్రాస్ చెక్ చేసి యూరియా సంచులు జారీ చేస్తాడు.

దశ-12: యూరియా సంచులు ఇచ్చిన అనంతరం డీలర్ ఆ Booking IDను Sale Doneగా మార్క్ చేస్తాడు.

ఈ విధానం ద్వారా యూరియా పంపిణీలో 100 శాతం పారదర్శకత, న్యాయమైన కేటాయింపు, బ్లాక్ మార్కెటింగ్ నివారణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని రైతులందరూ ఈ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎలాంటి సందేహాలున్నా సమీపంలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ADA అపర్ణ, టెక్నీకల్ AO శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టులకు అలర్ట్

హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపట్టింది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, సరికొత్త మార్గదర్శకాలతో కూడిన తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025ను ఖరారు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సోమవారం జీవో నంబర్ 252ను విడుదల చేశారు.







అక్రిడిటేషన్ vs మీడియా కార్డు

- కొత్త నిబంధనల ప్రకారం జర్నలిస్టులను రెండు వర్గాలుగా విభజించారు.
- అక్రిడిటేషన్ కార్డు: క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ చేసే రిపోర్టర్లకు గుర్తింపుగా దీనిని జారీ చేస్తారు.
- మీడియా కార్డు: డెస్క్ జర్నలిస్టులకు దీనిని కేటాయిస్తారు. ఇది కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మాత్రమే పరిమితం అవుతుంది.

**డిజిటల్ మీడియాకు ప్రాధాన్యత**

- రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రిడిటేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, దీనికి కొన్ని నిబంధనలు విధించింది.
- సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు సగటున 5 లక్షల మంది విజిటర్స్ ఉండాలి.
- రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే మంజూరు చేస్తారు.

**మీడియా సంస్థలకు ఉండాల్సిన అర్హతలు:**

- ప్రింట్ మీడియా: కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతూ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి.
- ఎలక్ట్రానిక్ మీడియా: శాటిలైట్ ఛానళ్లలో 50 శాతం వార్తా కంటెంట్ ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 వార్తా బులెటిన్లు ప్రసారం చేయాలి.

**జర్నలిస్టుల విద్యార్హతలు, అనుభవం:**

- రాష్ట్ర స్థాయి: డిగ్రీ విద్యార్హత లేదా కనీసం 5 ఏళ్ల వృత్తిపరమైన అనుభవం తప్పనిసరి.
- నియోజకవర్గ/మండల స్థాయి: కనీసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి.
- వెటరన్ జర్నలిస్టులు: 30 ఏళ్ల అనుభవం ఉండి, 58 ఏళ్లు నిండిన సీనియర్లకు ప్రత్యేక గుర్తింపు. 15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లకు కూడా అవకాశం.

**అక్రిడిటేషన్ కమిటీల నిర్మాణం:**

- రాష్ట్ర మరియు జిల్లా స్థాయి కమిటీల పదవీ కాలాన్ని రెండేళ్లుగా నిర్ణయించారు.
- రాష్ట్ర కమిటీ: మీడియా అకాడమీ చైర్మన్ (అధ్యక్షుడు), ఐ అండ్ పీఆర్ కమిషనర్ (కో-చైర్మన్) వ్యవహరిస్తారు.
- జిల్లా కమిటీ: జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, డీపీఆర్ఓ కన్వీనర్‌గా కమిటీ పనిచేస్తుంది.


హెచ్చరిక: తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా కార్డులను దుర్వినియోగం చేసినా అక్రిడిటేషన్లను రద్దు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. డూప్లికేట్ కార్డు కోసం రూ. 250 రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

# రిటైర్మెంట్‌పై రోహిత్‌శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు



భారత మాజీ కెప్టెన్, ప్రపంచ నంబర్ 1 వన్డే బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ తన విమర్శకులకు తగిన సమాధానం ఇస్తూ బలమైన పునరాగమనం చేశాడు. 38 ఏళ్ల ముంబై క్రికెటర్ 2025లో భారతదేశం తరపున 14 వన్డేలు ఆడాడు, రెండు సెంచరీలు మరియు నాలుగు అర్ధ సెంచరీల సహాయంతో మొత్తం 650 పరుగులు చేశాడు. అక్టోబర్ 2025లో ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అతని అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన తర్వాత, అతను ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా కూడా ఎంపికయ్యాడు, రోహిత్ మొదటిసారి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు, అతని అంతర్జాతీయ కెరీర్ గురించి చాలా ప్రశ్నలు ఉన్నాయి. అతన్ని భారత వన్డే కెప్టెన్సీ నుండి తొలగించారు, ఇది రిటైర్మెంట్ గురించి ఊహాగానాలకు దారితీసింది. అయితే, రోహిత్ శర్మ తన చివరి సిరీస్‌లో ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును విజయపథంలో నడిపించాడు. అనేక విదేశీ పర్యటనలలో పరుగులు సాధించడంలో విఫలమైన తర్వాత, రోహిత్ శర్మ గురించి అన్ని వైపుల నుండి ప్రశ్నలు తలెత్తాయి. అతను మొదట ఆస్ట్రేలియాలో పరుగులు చేశాడు మరియు తరువాత దక్షిణాఫ్రికాతో జరిగిన స్వదేశీ సిరీస్‌లో రెండు అర్ధ సెంచరీలు సాధించి తన ఫామ్‌ను కొనసాగించాడు. ఈ వారం విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరపున రోహిత్ ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఆదివారం (డిసెంబర్ 21), అతను గురుగ్రామ్‌లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరయ్యాడు, అక్కడ అతను అంతర్జాతీయ క్రికెట్‌లో తన భవిష్యత్తు గురించి ఒక ముఖ్యమైన అప్‌డేట్ ఇచ్చాడు. రోహిత్ ప్రకారం, అతను వీలైనంత వరకు అగ్రస్థానంలో ఉండాలనుకుంటున్నాడు. అతను ఇలా అన్నాడు, “నా జీవితం కూడా అలాగే ఉండేదిబీ దీన్ని ప్రారంభించడం చాలా కష్టం. కానీ నేను విమానం ఎక్కిన తర్వాత, అది చేరుకున్న ఎత్తు ఇంకా తగ్గలేదు. అదే ముఖ్యమని నేను అనుకుంటున్నాను మరియు ఆ విమానం ఇంత త్వరగా ల్యాండ్ అవ్వాలని నేను కోరుకోవడం లేదు. నేను పైభాగంలో ఉండాలనుకుంటున్నాను.” రోహిత్ ఇలా కొనసాగించాడు, “మనందరికీ తెలుసు, అందరూ ప్రయాణించారని నాకు ఖచ్చితంగా తెలుసు. అందుకే నేను విమానం ఉదాహరణను ఉపయోగించాను. విమానం 35,000-40,000 అడుగుల ఎత్తుకు చేరుకున్నప్పుడు, అది బాగా మరియు విశ్రాంతిగా అనిపిస్తుంది, మేము తింటాము మరియు నిద్రపోతాము. అదే జీవితం.” మీరు వేగాన్ని పుంజుకున్న తర్వాత, అక్కడే ఉండటం ముఖ్యం, ఆపై ల్యాండింగ్ కూడా ముఖ్యం, కానీ మీరు ఎప్పుడు ల్యాండ్ కావాలనుకుంటున్నారో అది మీపై ఆధారపడి ఉంటుంది.

# విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి శుభ్‌మన్ గిల్




2026 టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొననున్న 15మందితో కూడిన భారత జట్టును బీసీసీఐ ఇటీవల ప్రకటించింది. అయితే ఈ జట్టులో టీమ్‌ఇండియా వైట్‌బాల్ ఫార్మాట్ రెగ్యులర్ వైస్‌కెప్టెన్ శుభ్?మన్ గిల్‌కు చోటు దక్కలేదు. ఇక వరల్డ్‌కప్ కోసం ప్రకటించిన జట్టుతోనే టీమ్‌ఇండియా 2026 జనవరి నెలలో న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆడనుంది. ఈ క్రమంలో గిల్ ఆటను చాలా రోజుల దాకా చూడడం కుదరదేమోనని అభిమానులు ఆందోళన చెందుతున్న వేళ అతడి ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే న్యూస్. గిల్ మరో రెండు రోజుల్లోనే బరిలో దిగనున్నాడు.భారత క్రికెటర్లు జాతీయ జట్టుకు ఆడని సమయంలో దేశవాళీలో ఏదైనా జట్టుకు ప్రాతినిధ్యం వహించాల్సిందేనని బీసీసీఐ ఇప్పటికే నిబంధన తీసుకొచ్చింది. దీంతో టీమ్‌ఇండియాకు ఆడని సమయంలో ప్లేయర్లు డొమెస్టిక్ క్రికెట్?లో బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలోనే గిల్ కూడా 2025-26 విజయ్ హజారే ట్రోఫీలో బరిలో దిగేందుకు సిద్ధమయ్యాడు. అతడు పంజాబ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ మేరకు పంజాబ్ రీసెంట్‌గా ప్రకటించిన జట్టులో గిల్‌కు చోటు దక్కింది. టీమ్‌ఇండియా తన తదుపరి వన్డే సిరీస్‌ను వచ్చే నెల 11న ఆడనుంది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల సిరీస్ ఉండనుంది. అయితే ఈ సిరీస్ కంటే మూడు రోజుల ముందే (జనవరి 08) లీగ్ మ్యాచ్‌లు ముగుస్తాయి. దీంతో టీమ్‌ఇండియా స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా ఈ టోర్నీలో ఆడనున్నారు.

# ఆస్తి పన్ను వడ్డీపై 90 శాతం రాయితీ




హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): భాగ్య నగరవాసులకు జీహెచ్ఎంసీ కమిషనర్ తీపి కబురు అందించారు. దీర్ఘకాలంగా ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారికి ఊరటనిస్తూ ‘వన్ టైమ్ సెటిల్మెంట్’ పథకాన్ని ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పాత బకాయిలపై పేరుకుపోయిన వడ్డీలో ఏకంగా 90 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. చాలా కాలంగా ఆస్తి పన్ను చెల్లించని ఆస్తులపై భారీగా వడ్డీ పేరుకుపోయింది. పన్ను చెల్లింపుదారుల విజ్ఞప్తి మేరకు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ రాయితీని ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ పథకం ప్రకారం పన్ను చెల్లింపుదారుడు తన అసలు పన్ను మొత్తాన్ని చెల్లిస్తూ, దానిపై ఉన్న వడ్డీలో కేవలం 10 శాతాన్ని మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 90 శాతం వడ్డీని కార్పొరేషన్ పూర్తిగా మాఫీ చేస్తుంది. ఈ వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ కేవలం ప్రైవేట్ వ్యక్తులకు మాత్రమే కాకుండా, ప్రభుత్వ ఆస్తులకు కూడా వర్తిస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ పరిధితో పాటు, ఇటీవల గ్రేటర్ హైదరాబాద్‌లో కలిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు మరియు గ్రామ పంచాయతీల పరిధిలోని ఆస్తులన్నింటికీ ఈ రాయితీ వర్తిస్తుంది. పన్ను బకాయిలు ఉన్న యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పథకం ద్వారా అటు ప్రజలకు వడ్డీ భారం తగ్గుతుందని, ఇటు జీహెచ్ఎంసీకి భారీగా ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా లేదా సంబంధిత సర్కిల్ కార్యాలయాల్లో పన్ను చెల్లించి ఈ 90% వడ్డీ మాఫీని పొందవచ్చు.

# ప్రకృతి వైపరీత్యమా.. మానవ తప్పిదమా..?



హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): వరుస చెక్ డ్యామ్ కూలిన ఘటనలపై తెలంగాణ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రమాదాలపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ప్రకృతి వైపరీత్యమా, మానవ తప్పిద్దమా? అనే అంశం పై రిపోర్ట్ ఆధారంగా చర్యలు చేపట్టనున్నారు. పెద్దపల్లి జిల్లా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో చెక్ డ్యామ్‌లో కూలిన ఘటనపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలిపోయిన చెక్ డ్యామ్‌లపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. నాసి రక నిర్మాణం లేదా నాణ్యతలేమి తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కావాలనే ధ్వంసం చేసినట్లు నిర్ధారణ అయితే కఠిన శిక్షలు తప్పవన్నారు. ఘటనను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. విచారణను వేగవంతం చేయాలని విజిలెన్స్ శాఖను ఆదేశించారు. బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు మేలు చేసే చెక్ డ్యామ్‌లను ధ్వంసం చేస్తే ఊరుకోమన్న మంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలను సహించబోమన్నారు.

# పదవులను గడ్డిపోచలా వదిలేసిన చరిత్ర నాది



హైదరాబాద్, డిసెంబర్ 22 (తీన్మార్ న్యూస్): కేసీఆర్‌కు ఆయన కుటుంబం నుంచే ప్రమాదం పొంచి ఉందన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు స్పందించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ రేవంత్‌పై ఆయన మండిపడ్డారు. పార్టీ అంటే నాకు కన్నతల్లిలాంటిది. మా నాయకుడు ఆదేశిస్తూ పదవుల్ని గడ్డిపోచలా వదిలేశా. రేవంత్‌రెడ్డి పార్టీ మార్చే ఊసరవెల్లి. సొంత పార్టీ నేతలనే తొక్కుకుంటూ వచ్చిన చరిత్ర ఆయనది. ఫోర్త్ సిటీ ఎందుకన్న కేసీఆర్ ప్రశ్నకు రేవంత్ నుంచి సమాధానమే లేదు. ఆయనవన్నీ సొల్లు మాటలు అని హరీష్‌రావు అన్నారు.

**రేవంత్ ఏమన్నారంటే**

ఆదివారం మీడియా చిట్‌చాట్‌లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుర్చీ కోసం కుమారుడు కేటీఆర్, అల్లుడు ఆస్తుల కోసం కొట్లాడుకుంటున్నారు. అల్లుడి చేతిలోకి పార్టీ పోతుందన్న భయంతోనే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చారు. కేసీఆర్ ఉన్నంతకాలం హరీశ్‌రావు ఎక్కడికీ పోరు. పార్టీతో పాటు పార్టీ ఆస్తులపై ఆయన కన్నేశారు. కానీ, బీఆర్ఎస్‌ను కేటీఆర్ చేతిలో పెట్టాలని కేసీఆర్ భావిస్తున్నారు. నేను కోటి మంది మహిళలకు చీర, సారె ఇచ్చి గౌరవిస్తే కేసీఆర్ కుటుంబం మాత్రం కవితను పార్టీ నుంచి బయటకు పంపింది అని విమర్శించారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463